# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

నం. OP2/32(5)/2018-MED

వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ వారి కార్యాలయం.

ఆర్టీసీ హౌస్, విజయవాడ-13.

<u>సర్క్యులర్ నం.13/2018-MED, Dt.03.08.2018</u>

**Sub: HSD KMPL పెంచుటకు తీసుకోవలసిన చర్యలు - Reg.**

*****

**<u>ఉపోద్ఘాతం:</u>** మన సంస్థలో సంవత్సరానికి 116 కోట్ల కిలోమీటర్లు ఆపరేట్ చేసేందుకు గాను 23 కోట్ల లీటర్ల డీజిల్ ఖర్చు చేయడం జరుగుచున్నది. ఇందుకు గాను మనం సాలీనా 1392 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. ఇది ట్రాఫిక్ ఆదాయంలో 41%. లీటరు డిజిల్ రేటు 1 రూపాయి పెరిగితే మన సంస్థ పైన సాలీనా 23 కోట్ల రూపాయలు ఖర్చు పెరుగును. గత రెండు ఆర్థిక సంవత్సరముల కాలములో ఒక లీటరుకు డీజిల్ రేటు రూ. 50.80 (01.04.2016) నుండి రూ. 66.59 (01.04.2018) కు పెరిగినది. అనగా రెండు సంవత్సరములలో రూ.15.79 పెరిగినది. దీనిమూలంగా మన సంస్థ పైనా 361 కోట్ల రూపాయలు అదనంగా భారం పడినది. డీజిల్ రేటు రోజు, రోజుకు పెరుగుచున్నది. ప్రస్తుతం లీటరు రేటు రూ. 72.17(16.07.18) గా వున్నది. అనగా ప్రస్తుత **కె.యం.పి.ఎల్** 5.20 ప్రకారం ప్రతీ కిలోమీటరునకు రూ. 13.88 ఖర్చు అవుతున్నది.

ఈ పరిస్థితులలో **కె.యం.పి.ఎల్** పెంచి సంస్థకు ఆర్థిక భారము తగ్గించ వలసిన భాద్యత మనందరిపైనా వున్నది. కావున రాబోవు కాలంలో **కె.యం.పి.ఎల్** మరింతగా పెంచి సంస్థ పైన ఆర్థిక భారం తగ్గించుటకు కృషి చేద్దాము. ప్రస్తుతం కార్పోరేషన్ **కె.యం.పి.ఎల్** 5.20 గా వున్నది. దీనిని మరో 10 పాయింట్లు (5.20 నుండి 5.30 వరకు) పెంచినట్లయితే మనం సంవత్సరానికి 30 కోట్ల రూపాయలు ఆదా చేయవచ్చును.

ఈక్రింద తెలిపిన విధముగా సంస్థలోని ప్రతి ఒక్కరు వారి వారి బాధ్యతలను నిర్వర్తించినట్లయితే **కె.యం.పి.ఎల్** తప్పక పెంచవచ్చును. డీజిల్ ఆదా చేయడానికి తీసుకోవలసిన చర్యలు విపులంగా అనేక సర్క్యులర్స్ ద్వారా తెలుపబడినవి. అందరి సౌలభ్యం కొరకు ఆయా సర్క్యులర్స్ ద్వారా తెలుపబడిన సూచనలు తెలుగులో క్రింద ఇవ్వబడినవి.

A. <u>టెక్నికల్ మెజెర్స్ (మెకానికల్ సిబ్బంది చేయవలసిన పనులు):</u>

1. డ్రైవర్ వ్రాసిన లాగ్ షీట్ రిమార్క్స్ ప్రతి రోజు తప్పక అటెండ్ చేయాలి .
2. డీజిల్ ఫిల్టర్లను నిర్ణీత సమయములో మార్చనిచో ఇంజిన్ పికప్ లోపము వస్తుంది. కాబట్టి డ్రైవర్ అనవసరముగా ఏక్సిలేటర్ తొక్కటం వలన కె.యం.పి.ఎల్ తగ్గుతుంది. డీజిల్ ఫిల్టర్లను నిర్ణీత గడువులో తప్పనిసరిగా మార్చాలి.
3. నల్లని పొగ వచ్చు బస్సులలోని లోపాలను తక్షణమే అటెండ్ చేయాలి. ఆలస్యం చేస్తే కె.యం.పి.ఎల్ బాగా తగ్గుతుంది.
4. ఎయిర్ ఫిల్టర్ చోక్ అయితే ఇంజిన్ పని తీరులో తీవ్ర లోపము వస్తుంది. కె.యం.పి.ఎల్ బాగా తగ్గుతుంది. కాబట్టి షెడ్యూల్-II లో ఎయిర్ ఫిల్టర్ సర్వీస్ ఇండికేటర్ చెక్ చేసి లోపము గమనిస్తే అటెండ్ చేయాలి. అవసరమైతే ఫిల్టర్లను మార్చాలి.
5. క్లచ్ కండిషన్ లోపము వలన బస్సు పికప్ మరియు కె.యం.పి.ఎల్ బాగా తగ్గుతుంది. కాబట్టి షెడ్యూల్-IV లో సర్క్యులర్ లోని సూచనల ప్రకారం క్లచ్ భాగాలను మార్చి సెట్టింగ్ చేయాలి.
6. గేర్ బాక్స్ మినీ టాప్ మరియు సెలెక్టర్ మెకానిజం లోపాలు వల్ల డ్రైవర్ అసౌకర్యానికి గురై డ్రైవింగ్ మీద దృష్టి సరిగా పెట్టలేడు. తద్వారా కె.యం.పి.ఎల్ బాగా తగ్గుతుంది. కాబట్టి షెడ్యూల్-IV లో సర్క్యులర్ లోని సూచనల ప్రకారం గేర్ బాక్స్ భాగాలను మార్చి సెట్టింగ్ చేయాలి.
7. ఇంజిన్ ఇడ్లింగ్ స్పీడ్ ఎక్కువ అయితే కె.యం.పి.ఎల్ బాగా తగ్గుతుంది. కాబట్టి షెడ్యూల్-III లో సర్క్యులర్ లోని సూచనల ప్రకారం ఇడ్లింగ్ సెట్టింగ్ చేయాలి.
8. సైలెన్సర్ చోక్ అయితే ఇంజిన్ పై బ్యాక్ ప్రజర్ ఏర్పడి పికప్ లోపము వస్తుంది. కాబట్టి షెడ్యూల్-III లో సర్క్యులర్ లోని సూచనల ప్రకారం సైలెన్సర్ క్లీన్ చేయాలి.
9. షెడ్యూల్ -IV లో ఇంజెక్టర్ ప్రజర్ చెక్ చేసి అవసరమైతే ఇంజెక్టర్స్ ను మార్చాలి. మరియు ఎఫ్.ఐ.పి టైమింగ్, టాపెట్ సెట్టింగ్ సరి చేయాలి.
10. షెడ్యూల్ -IV లో రేడియేటర్ ఫిన్స్ లోని దుమ్ము క్లీన్ చేయాలి. థర్మోస్టాట్ మరియు రేడియేటర్ కాప్ లను పరిశీలించి అవసరమైతే మార్చాలి మరియు కూలింగ్ సిస్టం ను ఫ్లషింగ్ చేయాలి.
11. ఏక్సిలేటర్, బ్రేక్ మరియు క్లచ్ పెడల్స్ ను మంచి స్థితిలో ఉంచాలి. అవసరమైతే స్ప్రింగ్స్ మరియు పెడల్ బుష్ లను మార్చాలి. డ్రైవర్ కాలి మడమ ఉంచడానికి వీలుగా పెడల్స్ ముందు ఒక పీటను ప్రతి బస్సులో అమర్చాలి. తద్వారా డ్రైవర్ ఏక్సిలేటర్ ను సున్నితముగా అవసరమైనంత నొక్కటానికి వీలు అవుతుంది.
12. షెడ్యూల్-III మరియు IV లో బ్రేక్ సిస్టం లోపాలను సరిచేసి బ్రేక్ రోలింగ్, బైండింగ్ లోపాలు మరియు ఎయిర్ లీక్ లు లేకుండా చేయాలి.

13. షెడ్యూల్-IV లో హబ్ డ్రై సెట్టింగ్ తప్పనిసరిగా చేయాలి. హబ్ ను ఫ్రీ గా తిరిగే విధం గా సెట్ చేయాలి.

14. ఎయిర్ సస్పెన్షన్ సిస్టం లోని లెవెలింగ్ వాల్వ్ మరియు ఎయిర్ బెలూన్ లు మంచి స్థితి లో ఉంచాలి. అవసరమైతే వీటిని మార్చాలి. ఈ సిస్టంలో లోపము ఉంటే కె.యం.పి.ఎల్ బాగా తగ్గుతుంది.

15. బ్రేక్ యూనిట్స్ పని తీరు మరియు వాటి ద్వారా లీకేజీ ను ప్రతి షెడ్యూల్ -III మరియు IVలో చెక్ చేసి అవసరమైన బ్రేక్ యూనిట్స్ ను తప్పనిసరిగా మార్చాలి.

16. స్టీరింగ్ లింక్స్ మరియు సస్పెన్షన్ సిస్టం లోపాలు వల్ల డ్రైవర్ అసౌకర్యానికి గురై డ్రైవింగ్ మీద ధ్రుష్టి సరిగా పెట్టలేడు. కావున ఈ లోపాలను ప్రతి షెడ్యూల్-III మరియు IV లో పూర్తిగా చెక్ చేసి అవసరమైన పార్ట్స్ ను మార్చాలి.

17. ప్రతి షెడ్యూల్-III మరియు IV లో బాటరీ, స్టార్టర్, ఆల్టర్నేటర్ హెడ్ లైట్స్ మరియు వైపర్లను పూర్తిగా చెక్ చేసి, అవసరమైన రిపేర్ లు చేసి ఫిట్ చేయాలి. ఈ విధముగా చేయకపోతే కెయంపిఎల్ బాగా తగ్గుతుంది.

18. డ్రైవర్ సీట్ సరిగా లేక పొతే డ్రైవర్ అసౌకర్యానికి గురై డ్రైవింగ్ మీద ధ్రుష్టి సరిగా పెట్టలేడు. కాబట్టి డ్రైవర్ సీట్ లోపాలను ప్రతి షెడ్యూల్ -III మరియు IV లో చెక్ చేసి సరిచేయాలి.

19. టైర్స్ లో గాలి తగ్గితే బస్సు సరిగా దొర్లదు. కె.యం.పి.ఎల్ బాగా తగ్గుతుంది. కాబట్టి టైర్స్ లో గాలివత్తిడి లోపాలు లేకుండా చేయాలి.

## B. ఆపరేషనల్ మెజెర్స్ (మేనేజర్స్ మరియు సూపర్వైజర్లు చేయవలసిన పనులు):

1. ప్రతి సర్వీస్ కు డ్రైవర్ ను ఫిక్స్ చేయాలి. డ్యూటీ చార్ట్ లోని ఖాళీలను ప్రతి నెల భర్తీ చేయాలి. అలా చేయనిచో సర్వీసులకు డ్రైవర్లు రొటేషన్ అవుతారు. డ్రైవర్లకు రూట్ పై అవగాహన లేకపోతే కె.యం.పి.ఎల్ పై ధ్రుష్టి పెట్టలేరు. మేనేజర్స్ మరియు సూపర్వైజర్లు కె.యం.పి.ఎల్ కొరకు కౌన్సిలింగ్ చేయలేరు. తద్వారా రొటేషన్ అయ్యే డ్రైవర్ల కె.యం.పి.ఎల్ తగ్గుతుంది.

2. ప్రతి రూట్ కు మంచి డ్రైవర్ లను వినియోగించి బెంచ్ మార్క్ కె.యం.పి.ఎల్ ఫిక్స్ చేయాలి. రూట్ బెంచ్ మార్క్ కె.యం.పి.ఎల్ సాధించేలా ప్రతి డ్రైవర్ ను ప్రోత్సహించాలి.

3. ప్రతి సర్వీసుకు బస్సును ఫిక్స్ చేయాలి. అలా చేయనిచో సర్వీసులకు బస్సులు రొటేషన్ అవుతాయి. డ్రైవర్ పై నియంత్రణ ఉండదు.తద్వారా కె.యం.పి.ఎల్ తగ్గుతుంది.

C. <u>మేనేజీరియల్ మెజెర్స్ (మేనేజర్స్ మరియు సూపర్వైజర్లు చేయవలసిన పనులు):</u>

1. ప్రతి రోజు తక్కువ కె.యం.పి.ఎల్ తెచ్చిన డ్రైవర్లు మరియు బస్సులను గమనించాలి. ఈ వివరాలు డిపో కంప్యూటర్ నుండి పొందవచ్చు.
2. రూట్ బెంచ్ మార్క్ కె.యం.పి.ఎల్ కంటే తక్కువ తెచ్చిన డ్రైవర్లు ను కౌన్సిలింగ్ చేయాలి. ఆ రూట్ లో మంచి కె.యం.పి.ఎల్ తెచ్చిన డ్రైవర్ల వివరాలను చూపించి అట్టి డ్రైవర్లను కౌన్సిలింగ్ చేయాలి.
3. తక్కువ కె.యం.పి.ఎల్ తెచ్చిన డ్రైవర్ ల లోపాలను ఎస్.డి.ఐ ద్వారా సరి చేయాలి.
4. ప్రతి రోజు అతి తక్కువ కె.యం.పి.ఎల్ తెచ్చిన 10 మంది డ్రైవర్లను మేనేజర్స్ మరియు సూపర్వైజర్లు తప్పనిసరిగా కౌన్సిలింగ్ చేయాలి. వారి సూచనల మేరకు బస్సులలోని లోపాలను సరి చేయాలి.
5. కౌన్సిలింగ్ సమయములో ప్రొటెక్ మెషిస్ ను వాడి అనవసరముగా ఏక్సిలేటర్ ఎక్కువ తొక్కటం వలన కె.యం.పి.ఎల్ ఎలా కోల్పోతామో అవగాహన కల్పించాలి.
6. డ్రైవింగ్ లో జరిగే సాధారణ లోపాలు వల్ల కె.యం.పి.ఎల్ ఎలా కోల్పోతామో, మంచి కె.యం.పి.ఎల్ డ్రైవర్ లు ఎటువంటి పద్ధతులు పాటిస్తారో వివరించాలి.
7. ప్రతి రోజు అతి తక్కువ కె.యం.పి.ఎల్ తెచ్చిన 10 బస్సులను గారేజ్ సూపర్వైజర్లు తప్పనిసరిగా చెక్ చేయాలి. బస్సులలోని లోపాలను వెంటనే సరి చేయాలి.
8. ప్రతి బస్సు యొక్క నెల వారి కె.యం.పి.ఎల్ వివరాలు పూర్తిగా పరిశీలించి అవసరమైతే ఇంజిన్ మరియు ఇతర యూనిట్లను మార్చి బస్సులను పూర్తిగా ఫిట్ కండిషన్ లో ఉంచాలి.
9. ప్రతి డ్రైవర్ యొక్క నెల వారి కె.యం.పి.ఎల్ వివరాలు పూర్తిగా పరిశీలించి, కె.యం.పి.ఎల్ తగ్గిన వారికి ఎస్.డి.ఐ మరియు ట్రైనింగ్ కాలేజీ ద్వారా శిక్షణ ఇవ్వాలి.

D. <u>మంచి కె.యం.పి.ఎల్ సాధించుటకు డ్రైవర్ పాటించవలసినవి :</u>

1. ప్రతిసారి బస్సును మొదటి గేర్ లో మాత్రమే స్టార్ట్ చేయాలి. బస్సు వేగము పెంచటానికి అన్ని గేర్ లను క్రమముగా వాడాలి. ఇలా చేయనిచో క్లచ్ స్లిప్ అవుతుంది తద్వారా కె.యం.పి.ఎల్ కోల్పోతాము.
2. సడన్ గా ఏక్సిలేటర్ ఎక్కువగా తొక్కటం వలన బస్సు వేగము పెరగదు. డీజిల్ వృధా అవుతుంది. మంచి కె.యం.పి.ఎల్ సాదించటానికి ఏక్సిలేటర్ ను మెల్లగా తొక్కుతూ బస్సు వేగానికి తగిన గేర్ లు వాడాలి.

3. రోడ్ మరియు ట్రాఫిక్ కండిషన్ బట్టి బస్సు వేగాన్ని నియంత్రించాలి. అతి వేగం మరియు అతి బ్రేకింగ్ వలన కె.యం.పి.ఎల్ తగ్గుతుంది.

4. రోడ్ మరియు ట్రాఫిక్ కండిషన్ బట్టి ఏక్సిలేటర్ ను తక్కువగా తొక్కుతూ వాహన శక్తిని వినియోగించి బస్సును దోర్లించడం వలన మంచి కె.యం.పి.ఎల్ సాధించవచ్చు.

5. రోడ్ కు తగిన వేగం అందుకున్న తర్వాత పవర్ పాయింట్ లో బస్సును నడిపితే అత్యధిక కె.యం.పి.ఎల్ సాధించవచ్చు.

6. బస్సు స్టాప్, స్పీడ్ బ్రేకర్ మరియు రోడ్ మలుపులు గమనించి ఒక ఫర్లాంగ్ ముందుగానే ఏక్సిలేటర్ నుండి కాలు తీసి వాహన శక్తిని వినియోగించి బస్సును దోర్లించడం వలన మంచి కె.యం.పి.ఎల్ సాధించవచ్చు.

7. రాష్ డ్రైవింగ్, అతి వేగం, వీలు కానప్పుడు ఓవర్ టేకింగ్ ప్రయత్నించడం తద్వారా అనవసరపు బ్రేకింగ్ వల్ల కె.యం.పి.ఎల్ ను ఎక్కువగా కోల్పోతాం. కాబట్టి డ్రైవర్లు ఈ అనవసరపు అలవాట్లు మానుకోవాలి.

8. డ్యూటీకి ముందు రోజు తగినంత రెస్ట్ తీసుకొనక పోతే డ్రైవింగ్ పై ఏకాగ్రత లోపిస్తుంది. అందువలన మంచి కె.యం.పి.ఎల్ సాధించడం వీలు కాదు. ఏకాగ్రత లోపిస్తే ప్రమాదాలు జరుగుతాయి. తరువాత చింతిస్తే లాభము లేదు.

E. <u>మోటివేషనల్ మెజర్స్ (ప్రోత్సాహకాలు) :</u>

1. ప్రతి నెల అత్యధికంగా డీజిల్ ఆదా చేసిన ఇద్దరు డ్రైవర్లకు ప్రతి డిపోలో ప్రోత్సాహక బహుమతి ఇవ్వబడును - మొదటి బహుమతి రూ.500, రెండవ బహుమతి రూ.300

2. రెవిన్యూ టార్గెట్ కె.యం.పి.ఎల్ సాధించిన ప్రతి డిపో కు వార్షిక బహుమతి - డిపో లోని బస్సుల సంఖ్యను బట్టి రూ 50,000, 80,000, 1,25,000, లేదా 1,50,000 బహుమతి ఇవ్వబడును. ఈ మొత్తాన్ని డ్రైవర్, మెకానిక్ లకు బహుమతులు ఇవ్వటానికి ఉపయోగిస్తారు.

3. ప్రతి సంవత్సరం అత్యధికంగా డీజిల్ పొదుపు చేసిన డ్రైవర్ మరియు మెకానిక్ లకు రాష్ట్ర స్థాయిలో, జోనల్ స్థాయిలో మరియు రీజియన్ స్థాయిలో ప్రత్యేక నగదు బహుమతులు ఇవ్వబడును.

4. వరుసగా 5 సార్లు బెస్ట్ కె.యం.పి.ఎల్ అవార్డు సాధించిన డ్రైవర్ కు ఒక ప్రోత్సాహక ఇంక్రిమెంట్, 8 సార్లు సాధిస్తే రెండవ ఇంక్రిమెంట్ మరియు 10 సార్లు సాధిస్తే మూడవ ఇంక్రిమెంట్ ఇవ్వ బడును.

F. ముగింపు:

జులై'18 మాసాంతం వరకు డిపోల కె.యం.పి.ఎల్ పరిశీలిస్తే కొన్ని డిపోలు 10 పాయింట్లు కంటే ఎక్కువగా పడిపోయినవి, కొంతమంది డ్రైవర్లు రూట్ సరాసరి కంటే 20 పాయింట్లు తక్కువ కె.యం.పి.ఎల్ సాధిస్తున్నారు. ఒకే రీజియన్ లోని డిపోల మధ్య కె.యం.పి.ఎల్ తేడా 10 పాయింట్ల కంటే ఎక్కువ వున్నది. పశ్చిమ గోదావరి రీజియన్ కె.యం.పి.ఎల్ 5.46 ఉండగా చిత్తూర్ 5.11 కర్నూల్ 5.17 అనంతపూర్ 5.17 కడప 5.20 జున్-18 నెలలో సాధించాయి. కేవలం కె.యం.పి.ఎల్ పైన కిలోమీటరుకు 66 పైసలు అదనంగా ఈ నాలుగు జిల్లాలు ఖర్చు చేస్తున్నాయి. మిగతా జిల్లాలు 30 నుండి 50 పైసలు వరకు ప్రతి కిలోమీటరుకు అదనంగా ఖర్చు చేస్తున్నాయి.

వివిధ రీజియన్ల మధ్య కె.యం.పి.ఎల్ వ్యత్యాసం ఇంతగా ఉండటానికి కారణాలు ముఖ్యంగా ప్రయత్న లోపములే. కొంతమంది డ్రైవర్ లు ఒక రూట్ లో 5.70 కె యం పి ఎల్ సాధిస్తే అదే రూట్ లో మరొక డ్రైవర్ 5.20 తేవటం మంచిది కాదు. ఈ వ్యత్యాసానికి డ్రైవింగ్ పద్దతులలోని తేడాలే కారణం.

కాబట్టి రీజినల్ మేనేజర్ లు అందరూ ఈ స్లాక్ సీజన్లో కె.యం.పి.ఎల్ పెంచటానికి పైన ఉదహరించిన అన్ని చర్యలు చేపట్టాలని తద్వారా సంస్థ కె.యం.పి.ఎల్ 5.50 కి చేరేలా ప్రయత్నించాలని కోరుతున్నాను.

ఎ. కోటేశ్వరరావు

(ఎ.కోటేశ్వరరావు)

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈ & ఐటీ)

ఈ సర్క్యులర్ నకలును ఈ క్రిందివారికి పంపటమైనది:

అందరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు మరియు ఎఫ్.ఏ & సి.ఏ.ఓ లకు సమాచారం కొరకు.

అందరు రీజినల్ మేనేజెర్లకు తగు చర్యలు తీసుకొనుటకు.

సెక్రటరీ టు వీ.సి & ఎం.డి, వీ.సి & ఎం.డి గారికి నివేదించుటకు.

అందరు డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్లకు తగు చర్యలు తీసుకొనుటకు.

అందరు డిపో మేనేజెర్లకు మరియు గ్యారేజీ ఇంచార్జీ లకు తగు చర్యలు తీసుకొనుటకు.